క్లుప్తంగా

వామన అవతారంలో భజేనారాయణస్వామి



స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

రంగంపేట: మండలంలోని వడిశలేరులో కొలువైయున్న శ్రీదేవి భూదేవి సమేత భజేనారాయణ స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని సోమవారం స్వామివారిని వామన అవతారంలో అలంకరించారు. ఆలయ అర్చకుడు చిలకమర్రి మురళీకృష్ణమాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మంగళవారం పరుశురామ అవతారంలో స్వామివారు దర్శనమిస్తారని ఆలయ కార్యనిర్వాహక కార్యదర్శి ముమ్మన రాంబాబురెడ్డి తెలిపారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ మావిరెడ్డి నెహ్రూ, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు శనగ విత్తనాల పంపిణీ



పెదరాయవరంలో రైతులకు శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ రాంబాబు

రంగంపేట: మిచాంగ్ తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు తిరిగి పంట వేసుకునేందుకు వీలుగా 80 శాతం రాయితీపై శనగ విత్తనాలు సోమవారం అందించారు. సోమవారం రంగంపేట, చంద్రేడు, పెదరాయవరం, వడిశలేరు రైతుభరోసా కేంద్రాల వద్ద జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొల్లాటి ఇజ్రాయిల్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర చేనేత, రైతు విభాగాల కార్యదర్శులు పాలాటి నాగేశ్వరరావు, రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, అనపర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాచిన గోవిందరాజు, సొసైటీ అధ్యక్షుడు పోతుల బులి వీర్రాజులు రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి కూరాకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ రంగంపేటలో 15, చంద్రేడులో 10, పెదరాయవరంలో 15, వడిశలేరులో 15 మెట్రిక్ టన్నుల శనగ విత్తనాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వికసిత్ యాత్ర

రాజానగరం: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలను చైతన్యపరుస్తూ నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మండలంలోని పల్లకడియం, చక్రద్వారబంధంలో సోమవారం జరిగింది. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు బీజేపీ నాయకులు అడబాల గణపతిరావు, కాలేపు సత్యసాయిరామ్, నీరుకొండ వీరన్న చౌదరి, బండి సత్యప్రసాద్, గుర్రాల వెంకట్రావు, బోయిడి దుర్గారావు, ఆళ్ల శివనాగరాజు పాల్గొన్నారు.

అయోధ్యరాముని అక్షతల పంపిణీ



గోకవరంలో అయోధ్యరాముని అక్షతలు, కరపత్రాలు పంపిణీ చేస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

గోకవరం: అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని అయోధ్య నుంచి వచ్చిన రాముని అక్షతలు, కరపత్రాలను సోమవారం ప్రజలకు పంపిణీ చేశారు. స్థానిక దాసరి వారి రామాలయం వద్ద విశ్వహిందూ పరిషత్ రాజమహేంద్రవరం జిల్లా ప్రచార ప్రముఖ్ ఉంగరాల ఆదివిష్ణు ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుంచి వచ్చిన కార్యకర్తలకు వీటిని అందజేశారు. జనవరి 5వ తేదీ నాటికి ప్రతి ఇంటికి పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో బద్దిరెడి అవతార్‌బాబా, వరసాల ప్రసాద్, బద్దిరెడ్డి రాంబాబు(రెడ్డి), కొత్తపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం



అంగన్‌వాడీ కేంద్రంలో భోజనం చేస్తున్న చిన్నారులు

సీతానగరం: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల వద్ద చిన్నారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా భోజనం అందిస్తున్నామని ఎంపీడీవో కె.రమేష్, తహసీల్దార్ పాగిరి కృష్ణారావు తెలిపారు. సోమవారం తాత్కాలిక సిబ్బందితో మండలంలోని అంగన్‌వాడీ సెంటర్ల వద్ద మెనూ ప్రకారం భోజనం తయారు చేసి పిల్లలకు భోజనం అందించారు. స్థానిక ఏఎన్ఎంలు, గ్రామ వలంటీర్లు పర్యవేక్షణలో అంగన్‌వాడీ సెంటర్లను తెరచి, పిల్లలకు భోజనం, బాలింతలు, గర్భిణులకు సరకులను అందించారు.



పెదపూడిలో ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి



పందలపాకలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి



ముగ్గళ్లలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి



బిక్కవోలులో స్వామివారిని పల్లకీలో ఊరేగిస్తున్న భక్తులు



రంగంపేటలో విశేష అలంకరణలో సుబ్రహ్మణ్యస్వామి

శ్రీసుబ్రహ్మణ్యం శరణు శరణు

- వైభవంగా షష్ఠి ఉత్సవాలు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు

బిక్కవోలు: బిక్కవోలు శ్రీకుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్ఠి వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో క్యూలైన్లు నిండిపోయాయి. అనంతరం స్వామి పల్లకి సేవలోనూ భక్తులు పాల్గొన్నారు. ఆలయం వద్ద కాల్చిన బాణసంచా తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. పందలపాకలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచి భక్తులు పోటెత్తారు.

అనపర్తి: సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠిని పురస్కరించుకుని శైవ క్షేత్రాలు, సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. స్థానిక వీర్రాజు మామిడి వద్ద గల శ్రీవల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, ధరణికోట శివాలయం, స్థానిక కెనాల్ రోడ్డులోని అయ్యప్ప స్వామి, అనపర్తి శివారు కొత్తూరు పరిధిలోని ఆలయం, మార్కండేయపురం భావనాఋషి ఆలయాల్లో వేంచేసివున్న వల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల వద్ద షష్ఠి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేమగిరి-సామర్లకోట కెనాల్‌ను దాటేందుకు కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన పడవలపై భక్తులు కాలువ దాటి స్వామిని దర్శించుకున్నారు. మహేంద్రవాడలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు కార్తికేయుని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు.



రాజానగరంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దంపతులు



మహేంద్రవాడలో సుబ్రహ్మణ్యేశ్వరుని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి దంపతులు

పెదపూడి: స్థానిక వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామిని దర్శించుకోవడానికి తెల్లవారుజాము నుంచి భక్తులు పోటెత్తారు. ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. సంపర, దోమాడ, కరకుదురు, రామేశ్వరం, ఏపీత్రయం, జి.మామిడాడ తదితర గ్రామాల్లోనూ షష్ఠి వేడుకలు వైభవంగా నిర్వహించారు.

రంగంపేట: స్థానిక ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు మైలవరపు నాగేంద్రకుమార్ నేతృత్వంలో తీర్థపు బిందెలతో అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరడంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. మండల పరిధిలో సుభద్రంపేట, దొంతమూరు గ్రామాల్లో కొలువైయున్న సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

వైభవంగా వేడుకలు

రాజానగరం: నియోజకవర్గంలో సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. సంతాన ప్రదాతగా పేరొందిన రాజానగరంలోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా సతీసమేతంగా దర్శించుకున్నారు. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయ పరిసరాలతో పాటు గ్రామంలోని ప్రధాన రహదారిపై రద్దీ ఏర్పడింది. స్థానిక పోలీసులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఆర్టీసీ బస్సులను, ఆటోలను, ఇతర భారీ వాహనాలను గ్రామంలోకి రాకుండా ఏడీబీ రోడ్డు జంక్షన్ నుంచి బైపాస్ రోడ్డుపైకి మళ్లించారు.

నాగుల చీరలు ధరించి ఉపవాస దీక్ష

సంతాన భాగ్యం పొందేందుకు వివాహితులైన మహిళలు నాగుల చీరలు ధరించి, ఉదయం నుంచి ఉపవాస దీక్షతో ఆలయ ప్రాంగణంలోనే ఉన్నారు. సాయంత్రం జరిగే స్వామి వారి కల్యాణోత్సవంలో తలంబ్రాలను చీర కొంగుతో పట్టుకుని వాటిని బెల్లం, పరమాన్నంగా వండి భుజించుట ద్వారా ఉపవాస దీక్షను విరమిస్తారు.

కానవరంలో..

కానవరంలో 36 ఏళ్ల క్రితం ప్రతిష్ఠించిన సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో షష్ఠి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. చిన్నారులు ప్రతిష్ఠించిన ఈ స్వామిని బాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామిగా పిలుస్తారు. భక్తుల విరాళాలతో ఉత్సవాలను నిర్వహిస్తుంటారు.

సీతానగరం మండలంలో..

సీతానగరం: సీతానగరంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ముగ్గళ్లలోని ఉమా కొమరేశ్వరస్వామి, వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, రఘుదేవపురంలోని శివకేశవ ఆలయంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దర్శనానికి తెల్లవారుజామున మూడు గంటల నుంచే భక్తుల తాకిడి మొదలైంది. అలాగే మండలంలోని పలు ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రాజశ్రీ దంపతులు ముగ్గళ్లలో స్వామిని దర్శించుకున్నారు. ఎస్సై కె.చిరంజీవి సిబ్బందితో పటబందోబస్తు ఏర్పాటు చేశారు.

కోరుకొండలో..

మధురపూడి: కోరుకొండలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్ఠి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామిరిని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, రాజశ్రీ దంపతులు దర్శించుకున్నారు. రాత్రి 8 గంటలకు ఆలయ అనువంశిక ధర్మకర్త మాపర్తి కృష్ణ దంపతుల ఆధ్వర్యంలో స్వామి కల్యాణం జరిగింది. లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుంచి శేషవస్త్రాలను స్వామి, అమ్మవార్లకు సమర్పించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఉల్లి బుజ్జిబాబు, సెక్రటరీ ఒంటిపల్లి సత్యనారాయణ, ట్రజెరర్ కటకం సత్యనారాయణ, నాయకులు నీరుకొండ బాబ్జీ, బొండాడ చందు, బదిరెడ్డి దొర, తాడి హరిశ్చంద్రప్రసాద్ రెడ్డి, కేతినీడి అశోక్, కోలా వీరేష్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

నిరుద్యోగ వయోపరిమితి పెంచాలి

సీతానగరం: నిరుద్యోగ వయోపరిమితిని 44 ఏళ్లు పెంచాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ భరత్ తేజ్‌కు వినతిపత్రం అందించారు. సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిల శేషగిరి ఆధ్వర్యంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జి కొల్లి రామసూరిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బిల్డర్ బాబీ, రాష్ట్ర సెక్రటరీ దూలం కిషోర్ తదితరులు రాజమహేంద్రవరంలో జేసీ భరత్ తేజ్‌కు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రూప్ -1, 2 ఉద్యోగుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందని, ప్రస్తుతం నిరుద్యోగుల వయోపరిమితి 42 ఏళ్లు మాత్రమే ఉందని, దానిని 44 ఏళ్లకు పెంచాలని కోరారు.



జేసీకి వినతిపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తోటివారికి సాయపడడంలోనే సంతృప్తి



వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీ భరత్ తదితరులు



జేగురుపాడులో క్రిస్మస్ ఆరాధన

- ఎంపీ భరత్ రామ్
- ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సీటీఆర్ఐ: తోటివారికి సాయపడడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. స్థానిక సెయింట్‌పాల్స్ చర్చిలో కాటం జాన్ మోజెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రెండు దశాబ్దాలుగా క్రైస్తవులకు ప్రత్యేకించి శ్మశాన వాటిక లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ఈ విషయాన్ని సీఎంకు వివరించి బొమ్మూరు కలెక్టరేట్ వెనుక గల ఆరెకరాలను మంజూరు చేయించగలిగానని చెప్పారు. జగనన్న వల్లే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, టీడీపీ వస్తే ఉన్న సంక్షేమ పథకాలు, వలంటీర్, సచివాలయ వ్యవస్థలను రద్దు చేయడం ఖాయమన్నారు. ఒక విజన్‌తో రాజమహేంద్రవరం నగరాన్ని అభివృద్ధి చేశానని చెప్పారు. ఎంపీ భరత్‌ను రజనీకాంత్ దంపతులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఎస్వీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ ఆరాధన

కడియం: జేగురుపాడులోని డి.పేతరు మెమోరియల్ చర్చిలో పాస్టర్ పరంజ్యోతి ఆధ్వర్యంలో క్రిస్మస్ ఆరాధన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బైబిల్ వాక్యాలను విన్పించారు. యాక్షన్ సాంగ్స్, కేండిల్ సర్వీస్ నిర్వహించారు. జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ సుకుమార్ వాక్యసందేశాన్నిందించారు. అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజేంద్ర, నాంచారి, శ్రీను నిరీక్షణరావు, రాజ్‌కుమార్, ఎలీషా, ప్రసాద్, డానియల్, వంశీ, కరుణకుమార్ పాల్గొన్నారు.

వచ్చే నెల నుంచి రూ.3 వేల పింఛన్

- అవ్వాతాతలకు జగన్ కానుక
- గడప గడపకూలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

సీతానగరం: జగన్ ప్రభుత్వం వచ్చే నెల నుంచి అవ్వాతాతలకు రూ.3 వేల పింఛన్ అందించనుందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. రఘుదేవపురం రవీంద్ర కాలనీలో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు.

నవరత్నాలతో అందరికీ లబ్ధి

ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో అన్ని వర్గాల ప్రజలకూ లబ్ధి చేకూరిందన్నారు. ఏ గడపకు వెళ్లినా జగన్ పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారని, మళ్లీ సీఎంగా జగనే రావాలని కోరుకుంటున్నారన్నారు. అవ్వాతాతలకు జనవరి నుంచి పింఛన్ రూ.3 వేలు వస్తుందని, వైఎస్సార్ సీపీ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య పరిమితిని ఇప్పుడు రూ. 25 లక్షల వరకూ పెంచారన్నారు. గత ప్రభుత్వంలో రఘుదేవపురం అభివృద్ధికి రూ.1.20 కోట్లు కేటాయిస్తే, మన ప్రభుత్వంలో ఇప్పటి వరకూ రూ.20.43 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టమన్నారు. మండలంలోని వైద్య అవసరాల నిమిత్తం రఘుదేవపురంలో రూ.8 కోట్లతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, సర్పంచ్ ఇందుగుమిల్లి చంద్రలీల, ఉప సర్పంచ్ పట్టపగలు విష్ణు ప్రసాద్, పార్టీ నాయకులు చలమళ్ల సుజీరాజు, పాలచర్ల అచ్యుత రామారావు, పంతుల శ్రీను, వెలమాటి కాశీ, చుంద్రు శ్రీను, నిడదవోలు శ్రీనివాస్, దాసరి బాబి, సుంకర సూర్యచంద్రం, పిండి రాధాకృష్ణ, గెద్దాడ త్రిమూర్తులు, పైడిరాజు పాల్గొన్నారు.




రవీంద్ర కాలనీలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

సీఎం జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం



సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరిస్తున్న ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి తదితరులు



రామేశ్వరంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

అనపర్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం సాధ్యమని అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రామవరంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా వైఎస్సార్‌సీపీ జెండాను, సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికారాన్ని చేపట్టినప్పటి నుంచి పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు అన్ని వర్గాల ప్రజల ఆర్థిక స్థితిగతులను మార్చి వేశాయన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం ద్వారా రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు సీఎం కావాలనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. 2024 ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సత్తి గీతావరలక్ష్మి వెంకటరెడ్డి, సర్పంచ్ గిరడా గంగాభవాని, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ నల్లమిల్లి భాగ్యలక్ష్మి, చిర్ల వీర్రాఘవరెడ్డి, ఈఓపీఆర్డీ కేయూఆర్‌ఎల్ పద్మజ పాల్గొన్నారు.

ప్రజల గుండె చప్పుడు ముఖ్యమంత్రి జగన్

పెదపూడి: ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలని అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్ ప్రజల గుండె చప్పుడని పలువురు వక్తలన్నారు. రామేశ్వరంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక సచివాలయం వద్ద ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి వివరాల బోర్డును ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొటికలపూడి చినబాబు, ఉప సర్పంచ్ దుళ్ల వీరవెంకట సత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, ఆలయ కమిటీ చైర్మన్ గంగుమళ్ల ఈశ్వర వెంకట సుబ్రహ్మణ్యం, గ్రామ కన్వీనర్ గాజుల మణికంఠ, సచివాలయ కార్యదర్శి అచ్చిరాజు, డ్వాక్రా మహిళల సమాఖ్య ప్రతినిధి బసవ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఉత్పత్తులతో సంపూర్ణ ఆరోగ్యం

రాజమహేంద్రవరం రూరల్: సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని డీఆర్‌డీఏ, వైఎస్సార్ క్రాంతి పథం ప్రాజెక్టు డైరెక్టర్ వీణాదేవి అన్నారు. ప్రతి ఉద్యోగి సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతులను ప్రోత్సహించాలన్నారు. హుకుంపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు, కూరగాయలు, ఆకుకూరల స్టాల్‌ను ఎంపీడీవో డి.శ్రీనివాసరావుతో కలిసి ఆమె ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయాల వద్ద సేంద్రియ ఉత్పత్తుల స్టాళ్ల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ధవళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.సుధాకర్, జిల్లా ఏడీపీఎం మహమ్మద్ వలీ, ఏపీసీఎస్ఎఫ్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సాకా వరలక్ష్మి, మార్కెటింగ్ అండ్ సర్టిఫికేషన్, ఏపీ సీఎస్ఎఫ్ ట్రైనింగ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్న డీఆర్‌డీఏ పీడీ వీణాదేవి, ఎంపీడీవో శ్రీనివాసరావు

ఫ్లెక్సీల వివాదం

సీతానగరం: ముగ్గళ్లలో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి మహోత్సవంలో ఫ్లెక్సీల వివాదం తలెత్తింది. దీంతో పోలీసులు ఆదివారం అర్ధరాత్రి వాటిని తొలగించారు. షష్ఠి నేపథ్యంలో ఇరువర్గాలకు చెందిన వారు అధిక సంఖ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివాదం జరగడంతో ఆయా వర్గాల వారు ఘర్షణకు దిగారు. దీంతో ఎస్సై కె.చిరంజీవి తన సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన అన్ని ఫ్లెక్సీలను తొలగించారు. దీనితో వివాదం సద్దుమణిగింది.

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం

రాజమహేంద్రవరం సిటీ: స్పందనలో వచ్చిన ప్రతి అర్జీ క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా సత్వరం పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సత్యవేణి అన్నారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన స్పందనలో ప్రజల నుంచి 32 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సత్యవేణి మాట్లాడుతూ అర్జీల సత్వర పరిష్కారం కోసం అధికారులు, సిబ్బంది జవాబుదారీతనంతో సేవలందించాలని ఆదేశించారు. ఉపాధి కోసం, డ్రైనేజీ, సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు, భూసర్వే వంటి సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించినట్టు తెలిపారు.



అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కమిషనర్ సత్యవేణి

ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

కంబాలచెరువు: స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో పీజీ రసాయన శాస్త్రం కోర్సు పూర్తి చేసిన ఏడుగురు విద్యార్థులకు నాట్ కో ఫార్మా కంపెనీలో ఉద్యోగాలు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు సోమవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు హైదరాబాద్‌లోని నాట్‌కో ఫార్మా కంపెనీలో ఏఆర్‌డీ సెక్షన్‌లో పనిచేస్తారన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను రసాయనశాస్త్ర విభాగాధిపతి టి.శ్రీనివాసరావు, డాక్టర్ నరసింహమూర్తి, డాక్టర్ బి.మల్లికార్జున, డాక్టర్ ఎం.త్రినాథ్ అభినందించారు.